
ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -131 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 26 ఫిబ్రవరి 2025

## మహాశివరాత్రి శుభాకాంక్షలు

రక్తదానం చేయండి... ప్రాణదాతలుకండి...

## NANDYAL BLOOD CENTRE

(A unit of Aadhya Health & Educational Society)

Cell : 08514-243000, 7997243000

D.No. 21-125/A1-1, SY.No. 1903/2c1, 2nd Floor, Beside Sri Sai Multi Speciality Hospital, Balaji Complex area, Sandhya Theatre Road, NANDYAL - 518 501.



చిన్న బాల జగన్
బ్లడ్ సెంటర్-ప్రెసిడెంట్



అన్నపురెడ్డి ప్రవీణ్
బ్లడ్ సెంటర్ ఇన్చార్జ్



అచ్చు
బ్లడ్ సెంటర్ మేనేజర్





## శ్రీ మహానందీశ్వరస్వామి వారి దేవస్థానము

మహానంది - నంద్యాల జిల్లా

### 2025 మహా శివరాతి బ్రహ్మోతవముల ఆహ్వానము

2025-మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోతవములు తేది:24.02.2025 నుండి 01.03.2025 వరకు అత్యంత వైభవముగా జరుగును.

### కార్యక్రమము వివరములు

| తేది & వారము | ఉదయం | సాయంత్రం | రాత్రి |
| --- | --- | --- | --- |
| 24-02-2025 సోమ వారం | -- | ధ్వజారోహణం | మయూర వాహన సేవ |
| 25-02-2025 మంగళ వారము | సూర్యప్రభ వాహన సేవ | -- | సింహ వాహన సేవ |
| 26-02-2025 బుధవారము | రావణ వాహన సేవ | -- | నంది వాహన సేవ |
| మహాశివరాత్రి: | రాత్రి గం.10:00ల నుండి లింగోద్భవ కాల మహారుద్రాభిషేకము<br>రాత్రి గం.3:00ల నుండి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము | | |
| 27-02-2025 గురు వారం | శేష వాహన సేవ | -- | పుష్ప పల్లకి సేవ |
| 28-02-2025 శుక్ర వారం | అశ్వ వాహన సేవ | రథోత్సవము | పుష్పశయనోత్సవము |
| 01-03-2025 శని వారం | మహాపూర్ణాహుతి & నాగబలి పూజ | త్రిశూల స్నానము ధ్వజ అవరోహణం | తెప్పోత్సవం |

కావున భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి శివరాత్రి బ్రహ్మోతవములను ప్రత్యక్షముగా వీక్షించి సకల ఐశ్వర్యములను పొందగలరని కోరుచున్నాము. మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుటకు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన పథకమునకు గాను మహోన్నత మహారాజ పోషకులు రూ.1,00,116/- మహారాజ పోషకులు రూ.51,116/-, రాజ పోషకులు రూ.25,116/-, పోషకులు రూ.5,116/- విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

ఎన్. శ్రీనివాస రెడ్డి
కార్యనిర్వహణాధికారి



# అభిషేక ప్రియుడు శివుడు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి25ఆంధ్ర ప్రగతి : శివుడు అభిషేక ప్రియుడే గాకుండా.. అలాగే బిల్వదళ ప్రియుడు. శివుడు ఎలా పిలిచినా అనుగ్రహిస్తాడని అందుకే భోళాశంకరుడని పురాణాలు కూడా చెబుతున్నాయి. అందుకే అభిషేకాలు, బిల్వార్చనలను శివరాత్రినాడు విధిగా చేస్తుంటారు. పరమశివుడు లింగాకారంలో పుట్టినరోజు కావడంచేత శివుడికి ఇష్టమైన ఆ రోజున శివపూజ జరపడం మంచిదని శైవం చెబుతోంది. త్రిమూర్తులలో మూడోవాడు శివుడు. బ్రహ్మ సృష్టికర్త. విష్ణువు సంరక్షకుడు. మహాశివరాత్రి వ్రతాచరణను గురించి లింగ పురాణం పేర్కొంటోంది. వ్రత ఉద్యాపన గురించి స్కందపురాణంలో వివరంగా ఉంది. శివరాత్రి నాడు పగలంతా ఉపవాసం, రాత్రిపూట లింగార్చన, జాగరణం చేస్తారు. లింగార్చన తరువాత పార్వతీ, పరమేశ్వరుల కల్యాణం చేయడం కూడా ఓ అలవాటుగా వస్తోంది. శివరాత్రులు అయిదు రకాలు. అవి.. నిత్య శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహాశివరాత్రి, యోగశివరాత్రి. నిత్యశివరాత్రి అంటే ప్రతిరోజూ రాత్రిపూట చేసే శివారాధన. పక్ష శివరాత్రి అంటే ప్రతి పదిహేను రోజులకొకసారి శివార్చన కోసం నిర్దేశిరచిన రాత్రి. మాసశివరాత్రి అంటే ప్రతి మాసంలోనూ శివపూజకు ఉద్దేశించిన రాత్రి. మిగతా శివరాత్రులు ఏవి కుదిరినా కుదరకపోయినా ఏడాదికొకసారి వచ్చే మహాశివరాత్రినాడు శివపూజ చేయడం పుణ్యప్రదం. తెలిసైనా, తెలియకైనా కొన్ని నీళ్ళు శివలింగం మీద పోసి మరికొన్ని మారేడు దళాలు ఆ శివలింగంమీద పెడితే భోళాశంకరుడు పరవశించి అలా చేసినవారిని అనుగ్రహించిన కథలు ఎన్నెన్నో మన పురాణాల్లో కనిపిస్తున్నాయి. శివరాత్రినాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలలో కూడా కొన్ని నియమాలున్నాయి. రాత్రి జాగరణం చేస్తూ నాలుగు జాములలోనూ నాలుగు సార్లు నాలుగు రకాలుగా అభిషేకాలు చేస్తుంటారు. మొదటి జాములో పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి పెసర పప్పు, బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యం పెడతారు. రుగ్వేద మంత్ర పఠనం జరుపుతారు. రెండో జాములో పెరుగుతో అభిషేకం, తులసీ దళార్చనచేసి, పాయసం నైవేద్యంపెట్టి యజుర్వేద మంత్రాలను చదువుతారు. మూడోజాములో నేతితో అభిషేకించి, మారేడు దళాలతో అర్చించి, నువ్వుల పొడి కలిపిన తిను బండారాలను నివేదిస్తారు. సామవేద మంత్రపఠన చేస్తారు. నాలుగో జాములో తేనెతో అభిషేకంచేసి నల్ల కలువలతో పూజించి అన్నం నివేదిస్తారు. అధర్వణ వేద మంత్రాలను చదువు తారు. ఇలా అభిషేకాలు చేసే శక్తిలేనివారు అభిషేకం చేసేటప్పుడు శివదర్శనం చేసుకున్నా పుణ్యమే నంటారు. నాలుగో జాము ముగిశాక ఉదయంపూట శివుడిని ఊరేగిస్తారు. ఇలా ఊరేగించడం వెనుక ఓ సామాజిక అంతరార్థం ఉంది. అందుకే భక్తులు శివరాత్రి రోజు అభిషేకం చేసి జాగారం చేయడం ఆనవాయితీగా వస్తోంది. శివుడు మిగతా దేవతలతో పోలిస్తే సులువగా అనుగ్రహం ఇస్తాడని నమ్మిక. శివనామంతో సర్వపాపాలు హరించుకుని పోతాయని అంటారు.



అందుకే మనదేశంలో అనే శైవాలయాలు ప్రత్యేకతను సంతరించు కున్నాయి. శివుడు లయకారకుడు. శివారాధకులకు మహాశిరాత్రి పర్వదినం. ఉపవాసం ఈ పండగ ప్రత్యేకత. శివుడు భోళా శంకరుడు కావడంతో అడకుండానే వరాలిచ్చే దేవుడుగా ప్రతీతి. శివరాత్రి రోజు ఉపవాసంతో... రాత్రి అభిషేకించి జాగారం చేస్తే ముక్తి లభిస్తుందని ఆర్యోక్తి. అందుకే శివరాత్రి జాగారాలకు ప్రాధాన్యం ఉంది. ఈశాన సంహిత ప్రకారం శివుడు అర్ధరాత్రి సమయంలో తేజోలింగంగా ఆవిర్భవించాడు. అదే లింగోద్భవ కాలం. మహాశివరాత్రి మాఘమాసం కృష్ణపక్షంలో అర్ధరాత్రి ఉండే చతుర్దశి తిథినాడు వస్తుంది. చతుర్దశి ఈతిథి శివుడికి ఎంతో ప్రీతికరమైంది. అందులోనూ కృష్ణచతుర్దశి అంటే అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి తిథి మరీ ప్రీతికరమైంది. ఆ కారణంగానే ప్రతి మాసంలోనూ వచ్చే కృష్ణచతుర్దశి తిథులు మాసశివరాత్రులుగా ఉంటాయి. సంవత్సరం లోని పన్నెండు శివరాత్రులలో మాఘమాసంలో వచ్చే శివరాత్రి శివుడికి బాగా ఇష్టమైంది కాబట్టి దాన్ని మహాశివరాత్రి అని అంటారు. కాశితో పాటు జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరుపుతారు. వినాయక చవితి, శ్రీరామ నవమి లాంటి పండుగలలో దేవుళ్లను పగటిపూట పూజిస్తారు. శివరాత్రినాడు శివుడిని రాత్రిపూట మాత్రమే పూజించడం, మిగిలిన పండుగలలా పంచభక్ష్య పరమాన్నా లతో కాక ఉపవాస దీక్షతో శివరాత్రి పండుగను జరుపుకోవడం ఓ విశేషం. యోగి అయినవాడు తన యోగబలం చేత యోగనిద్రలోకి వెళ్లే రాత్రిని యోగ శివరాత్రి అని అంటారు. సాధారణంగా రాత్రిపూట దేవీపూజను, పగటిపూట దేవపూజను చేయడం ఒక ఆచారంగా ఉంటుంది. కానీ శివరాత్రి విషయంలో మాత్రం ఇది భిన్నంగా కనిపిస్తుంది. శివరాత్రి రోజున రాత్రిపూటే శివపూజ జరుగుతుంది. ఇలా శివ ఆరాధన రాత్రిపూట జరగడానికి ఓ కారణం కూడా ఉంది. పూర్వం ఓసారి ప్రళయం వచ్చినప్పుడు అంతా కటికచీకటిగా మారిపోయింది. ఆ సమయంలో లోక కల్యాణం కోసం పార్వతీదేవి శివుడిని గురించి తపస్సు చేసింది. ఆనాటి పార్వతి తపస్సు మెచ్చిన శివుడు ఆ చీకటిని పోగొట్టి మళ్లీ మామూలుగా రాత్రి, పగలు ఏర్పడేలా చేశాడు. దాంతో జీవులన్నీ మళ్లీ ఆనందించాయి. తాను చేసినట్లుగా అంత రాత్రివేళ శివుడిని గురించి పూజలు చేసినవారికి సర్వసుఖాలు కలిగేలా అనుగ్రహిం చమని పార్వతీదేవి శివుడిని ప్రార్థించింది. శివుడు అందుకు అంగీకరించాడు. పార్వతి చేసిన శివపూజకు గుర్తుగా ఆనాటి నుంచి మహాశివరాత్రి పూజా పర్వదినం ఏర్పడింది. ఎవరైనా ఏ కారణం చేతనైనా ఆలయాలకు వెళ్ళి శివదర్శనం చేసుకోలేకపోతే వారికి ఆ ఊరేగింపును చూసి పుణ్యం పొందే భాగ్యం కలుగుతుందని అంటారు.

## గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైకాపా తీరు గర్హనీయం

### సభ్యత మరచి ప్రవర్తించిన మాజీ సిఎం -స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసహనం



అమరావతి,ఫిబ్రవరి25ఆంధ్ర ప్రగతి : అసెంబ్లీలో వైకాపా సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల రెండోరోజు సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం సమయంలో వైకాపా సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించారని జగన్‌ను ఉద్దేశించి అయ్యన్న వ్యాఖ్యానించారు. తన పార్టీ సభ్యుల తీరును నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటారా? అని నిలదీశారు. బొత్స వంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పలేదని ఆక్షేపించారు. రానున్న రోజుల్లో ఇలాంటివి జరగడానికి వీల్లేదని.. ఇకనైనా జగన్ విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. ఇదిలావుంటే 'సాక్షి' మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. సభా హక్కుల కమిటీకి ఆ పత్రిక కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా రూ.కోట్లు వెచ్చించారంటూ తప్పుడు కథనం రాశారని నందికొట్కూర్ ఎమ్మెల్యే జయసూర్య సభ దృష్టికి తీసుకొచ్చారు. సాక్షి మీడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ స్పందిస్తూ సభా హక్కుల కమిటీకి రిఫర్ చేశారు.

## యాగంటిలో శివరాత్రి ఏర్పాట్లు



కర్నూలు,ఫిబ్రవరి25ఆంధ్ర ప్రగతి : శివరాత్రిని పురస్కరించుకొని యాగంటి క్షేత్రం ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో తెలిపారు. క్యూలైన్ల వెంట చలువ పందిళ్లు, అవసరమైన చోట శామియానాలు, లైటింగ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దాతల సహకారంతో మజ్జిగ పాకెట్లను భక్తులకు అందించనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తులు వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఆలయంలో శానిటైజేషన్ పూర్తి చేసి అవసరమైన చోట డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల స్నానాల కోసం ప్రత్యేక ట్యాంకులు, కొళ్ళాయి సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవసరమైన భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు.

------------------------------

## కోటప్పకొండకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ట్రిప్పులు

గుంటూరు,ఫిబ్రవరి25ఆంధ్ర ప్రగతి : కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండతో పాటు ఇతర ఆలయాలకు సోమవారం నుంచి అదనపు బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీఅధికారులు తెలిపారు. భక్తులకు రద్దీకి అనుగుణంగాబస్సులను ఏర్పాటు చేశామన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, కోటప్పకొండ కింద, పైనతో పాటు ఇతర శైవక్షేత్రాలలో మొత్తం క్యాంపులను ఏర్పాటు చేసి నిరంతరం సిబ్బంది పర్యవేక్షించనున్నట్లు ఆర్ఎం తెలిపారు. అలానే మార్గమధ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కోటప్పకొండ పైకి, కిందకి రాకపోకల కోసం ప్రత్యేకంగా బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సాధారణ భక్తులతో పాటు వీఐపీల కోసం ప్రత్యేక బస్సులను కేటాయించినట్లు ఆర్ఎం తెలిపారు. రెండు మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో బస్సులను తిప్పుతారు. గుంటూరు నుంచి చిలకలూరిపేట మీదుగా కోటప్పకొండకు చేరుకునే వీలుంది. గుంటూరు నుంచి నరసరావుపేట మీదుగా కోటప్పకొండకు వెళ్లవచ్చు.అటు చిలకలూరిపేట రోడ్డులో, ఇటు నరసరావుపేట వైపు కూడా ప్రత్యేకంగా బస్‌స్టేషన్ ఏర్పాటు చేసారు. వందలాది బస్సులు వెంట వెంటనే తిరుగుతుంటాయి. రాత్రి అయ్యేసరికి కొండ వద్ద జనసంద్రమై ఉంటుంది.కార్తీకమాసంలో కొండ పైకి సోమవారం, ఆదివారం రోజుల్లో బస్సులు తిరుగుతాయి. నరసరావుపేట, కోటప్పకొండ, చిలకలూరిపేటకు నిత్యం బస్సులు తిరుగుతుంటాయి.

## ఎపిలోనూ జన కులగణన చేపట్టండి

### చంద్రబాబు, పవన్‌లను కోరిన విహెచ్



అమరావతి,ఫిబ్రవరి25ఆంధ్ర ప్రగతి : తెలంగాణ తరహాలో ఎపిలోనూ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను కలిశారు. జనగణన కుల ప్రాతిపదికన జరగాలని కోరారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రధాని మోడీతో సత్సంబంధాలు ఉన్నాయి.. కచ్చితంగా కుల ప్రాతిపదికన జనగణనపైన మోడీతో చర్చించాలని హనుమంతరావు కోరారు. తెలంగాణ సీఎంరేవంత్ రెడ్డి ఇప్పటికే తెలంగాణలో జనగణన ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. చంద్రబాబు, పవన్‌లను కుల ప్రాతిపదికన జనగణన చేయాలని కోరడానికి కలిశానని తెలిపారు. బీసీలకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని అడిగానన్నారు. కర్నూలు దగ్గర పెదపాడు గ్రామానికి దామోదర సంజీవయ్య పేరు పెట్టాలి.. ఆ ప్రాంతంలో స్మృతి వనం కట్టాలని వీహెచ్ పేర్కొన్నారు. అందుకోసం పవన్ కళ్యాణ్ కోటి రూపాయల విరాళం ఇచ్చారని తెలిపారు. మరోవైపు.. జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని వీహెచ్ ఆరోపించారు. నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి.. చనిపోయినప్పుడు కూడా సొంత ఇల్లు లేదని అన్నారు. ఆయనకి న్యాయం జరగాలని వి.హనుమంతరావు కోరారు. రాజకీయలలో డబ్బులు



సంపాదించడం ఒక సిస్టం అయ్యింది.. పవన్ చొరవ తీసుకోవాలి, సహకరించాలన్నారు. మరోవైపు.. జనగణనతో పాటు కులగణన కూడా జరగాలి పవన్‌ని కోరుతున్నానన్నారు. ఏపీలో కాంగ్రెస్ భవిష్యత్తులో అధికారంలోకి వస్తుందని వీహెచ్ తెలిపారు.

## ఏపీలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తాం: రేవంత్ రెడ్డి

**ప్రపంచ లైఫ్ సెన్సెస్ రాజధానిగా హైదరాబాద్ మారిందన్న రేవంత్ రెడ్డి**

**పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్న ముఖ్యమంత్రి**

**పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామన్న రేవంత్ రెడ్డి**

ఫిబ్రవరి25ఆంధ్ర ప్రగతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న బయో ఆసియా సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మారిందని అన్నారు. ఈ సదస్సుతో హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా పేరు వచ్చిందని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఉన్నాయని అన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా తమ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యపై పెట్టుబడులు బాగా పెరిగాయని వివరించారు. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లను తయారుచేశామని పేర్కొన్నారు. నిపుణుల కృషితో జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు.పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక





వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ సహా భారీ ప్రాజెక్టులు వస్తున్నట్లు చెప్పారు. భారత ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్ మారిందని అన్నారు. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రానిక్ వాహనాల విక్రయం హైదరాబాద్?లోనే నమోదవుతోందని అన్నారు. తెలంగాణ ఆర్టీసీలోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువస్తున్నామని ఆయన అన్నారు.

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేస్తామని తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటి అనేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా నగరాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేస్తామని అన్నారు. రేడియల్ రోడ్లకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో మెగా డ్రైపోర్టును అభివృద్ధి చేస్తామని చెప్పారు.

ఆవిష్కరణలు పరిశోధన, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా హైదరాబాద్ మారాలని ఆకాంక్షించారు. అమెజాన్ సంస్థ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించిందని తెలిపారు. ఆయా కంపెనీలు ఇక్కడి అనుకూలతలను, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని దిగ్గజ కంపెనీలను కోరుతున్నామని అన్నారు. సులభతర పారిశ్రామిక విధానంతో మద్దతిచ్చేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు.

దేశ విదేశాల నుంచి పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్‌గా ఉన్నామని చెప్పారు. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దావోస్ వేదికగా రూ. 1.8 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. విభిన్న రంగాల్లో 50 వేల ఉద్యోగాలు రానున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. లైఫ్ సైన్సెస్‌లో గత ఏడాది రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని అన్నారు. 150కి పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వచ్చాయన్నారు.ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గ్రీన్, ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు ఎంవోయూలు చేసుకున్నట్లు చెప్పారు. మరో నాలుగు ఎంఎన్‌సీలకు స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పాతికేళ్లుగా హైదరాబాద్‌కు ఫార్మా, ఐటీ, డిజిటల్, హెల్త్ పవర్ హౌస్‌గా పేరు ఉందని ఆయన అన్నారు. ఏఐ హెల్త్ కేర్ సమ్మిట్‌ను గత ఏడాది విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com


ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -131 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 26 ఫిబ్రవరి 2025

# మే నెలలో తల్లికి వందనం



## వెంటనే అన్నదాత పథకం: సీఎం చంద్రబాబు

- వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం
- సకాలంలో పెన్షన్లు, జీతాలు చెల్లిస్తున్నాం
- త్వరలోనే డీఎస్సీ కూడా నిర్వహిస్తాం
- మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తాం
- అన్నదాత కింద 3 విడతల్లో రైతులకు రూ.20 వేలు
- వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 20 వేలు
- వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ

అమరావతి **ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి:
సూపర్-6 హామీల అమలుపై ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందంటూ వైసీపీ నేతలు విమర్శిస్తుండడంతో... సీఎం చంద్రబాబు నేడు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తామని, ఆ వెంటనే అన్నదాత పథకం తీసుకువస్తామని చెప్పారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. "విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు పూర్తిచేస్తాం. తల్లికి వందనం పథకంలో... ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15 వేల చొప్పున ఇస్తాం. సాగుకు భరోసా ఇచ్చేలా రైతన్నకు కేంద్రం ఇచ్చే సాయంతో కలిపి మూడు విడతల్లో రూ.20 వేలు అందజేస్తాం. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థికసాయం చేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

# వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగింపు..

**కస్టడీకి తీసుకున్న పోలీసులు**
**కిడ్నాప్ కేసులో వంశీ రిమాండ్ ను పొడిగించిన ఎస్సీ, ఎస్టీ కోర్టు**
**మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి వంశీ**



అమరావతి **ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి:
సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసులో వైసీపీ నేత వల్లభనేని వంశీ రిమాండ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఈరోజుతో ఆయన రిమాండ్ ముగుస్తున్న నేపథ్యంలో... విజయవాడ జైలు నుంచి వంశీని వర్చువల్ గా మేజిస్ట్రేట్ ముందు పోలీసులు హాజరు పరిచారు. వంశీ రిమాండ్ ను పొడిగించాలని కోర్టును పోలీసులు కోరారు. ఈ క్రమంలో వంశీ రిమాండ్ ను కోర్టు మరో 14 రోజుల పాటు పొడిగించింది. మరోవైపు, ఇదే కేసులో వల్లభనేని వంశీని విచారణ కోసం పటమట పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించిన సంగతి తెలిసిందే. విచారణ సమయంలో నాలుగు సార్లు వంశీని ఆయన న్యాయవాది కలిసేందుకు కోర్టు అనుమతించింది. విజయవాడ పరిధిలోనే విచారణ జరపాలని షరతు విధించింది. ప్రస్తుతం వంశీని ఆరోగ్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తీసుకువెళుతున్నారు. అనంతరం ఆయన విచారణ ప్రారంభమవుతుంది.



# ప్రజలకోసం బలంగా నిలబడతాం

## గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు

**గవర్నర్ అంటే అంత లెక్కలేనితనమా?: పవన్ కళ్యాణ్**
**ఏపీ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం**
**తీవ్ర నిరసనలు తెలిపిన వైసీపీ సభ్యులు**
**నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ**
**వైసీపీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్**

అమరావతి **ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి:
ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నేడు అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవన్ ప్రసంగిస్తూ...

# ఏపీ ఫైబర్ నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య

**ఏపీ ఫైబర్ నెట్ లో కీలక పరిణామాలు**
**చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా**
**ఎండీ పదవి నుంచి దినేశ్ కుమార్ బదిలీ**
**తాజాగా కొత్త ఎండీని నియమించిన ప్రభుత్వం**

4లో



4లో

# అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం

**దాడిలో ముగ్గురు మృతి...ఇద్దరికి తీవ్ర గాయాలు**
**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, డిప్యూటీ సీఎం**
**మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం**

# బురద తీయడం సవాలే

**11వ కిలోమీటర్ నుండి 13.50 కిలోమీటర్ వరకు బురద**
**11.50 కిలోమీటర్ వరకు వెళ్లి వెనక్కి వచ్చిన రక్షణ సిబ్బంది**
**కన్వేయర్ బెల్టుతో బురదను తొలగించాలని భావిస్తున్న సహాయక సిబ్బంది**

4లో



# జోగి రమేశ్, దేవినేని అవినాశ్ లకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

**చంద్రబాబు నివాసం, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులపై సుప్రీం విచారణ**
**జోగి రమేశ్, దేవినేని అవినాశ్ లకు ముందస్తు బెయిల్ మంజూరు**
**దేశం దాటి పోవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు**

4లో



# మండలిలో మాటల యుద్ధం



**గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో వైకాపా విమర్శలు**
**తిప్పికొట్టిన మంత్రి లోకేశ్**
**స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం... రైల్వే జోన్ తెచ్చుకున్నాం: మంత్రి లోకేశ్**
**శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యాఖ్యలకు మంత్రి లోకేశ్ సమాధానం**
**రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్న మంత్రి**
**అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించామని వెల్లడి**



# జనసేనలో చేరిన తిరుపతి, ఒంగోలు వైసీపీ కార్పొరేటర్లు

**సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన జనసేనాని పవన్ కళ్యాణ్**

అమరావతి **ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి:
వైసీపీకి భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. ఒంగోలు, తిరుపతి నగరపాలక సంస్థలకు చెందిన వైసీపీ కార్పొరేటర్లు నేడు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఒంగోలుకు చెందిన 20 మంది కార్పొరేటర్లు బాలినేని శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పవన్ చేతుల మీదుగా జనసేన కండువాలు కప్పుకున్నారు. మిగతాది 4లో...



# ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటీన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మేం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే కలిసి పోటీ చేశాం. వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయలేమని భావించాం. రాష్ట్రవృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమలు చేస్తాం. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్‌ను కూడా గత ప్రభుత్వం వాడేసింది. జల్‌జీవన్ కోసం రూ.80వేల కోట్లు కావాల్సి ఉంటే.. గత ప్రభుత్వం కేవలం రూ.20వేల కోట్లు అడిగింది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం గత ప్రభుత్వంలో రంగుల పిచ్చి ఎక్కువయ్యింది.. సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే మా లక్ష్యం. ఇళ్లు లేని పేదలకు ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తాం. గ్రామీణ పేదలకు 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం. ఉగాది రోజున పీ-4 విధానాన్ని ఆవిష్కరిస్తాం. 20లక్షల ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ బాధ్యత. రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి చేశాం. తాజా పెట్టుబడుల ద్వారా 5లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తాం'అని సీఎం బాబు ప్రకటించారు.

# మండలిలో మాటల యుద్ధం

**గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో వైకాపా విమర్శలు**

**తిప్పికొట్టిన మంత్రి లోకేశ్**

**స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం... రైల్వే జోన్ తెచ్చుకున్నాం: మంత్రి లోకేశ్**

**శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యాఖ్యలకు మంత్రి లోకేశ్ సమాధానం**

**రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్న మంత్రి**

**అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించామని వెల్లడి**



అమరావతి **ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి:

ఏపీ శాసనమండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చలో భాగంగా కూటమి, వైసీపీ ఎమ్మెల్సీల మధ్య రగడ చోటు చేసుకుంది. వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార పార్టీ తీరును ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఎండగట్టారు. హామీలు ఇచ్చి అమలు చేయలేదని, వలంటీర్లను తొలగించారని, ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అలాగే ఉద్యోగాల కల్పన అంశంపై మండలిలో వైసీపీ.. టీడీపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. గవర్నర్ ప్రసంగం అంశంలో తెలుగు.. ఇంగ్లీష్‌లో ప్రచురణల మధ్య తేడా ఉంది అంటూ గందరగోళం నెలకొంది. ప్రజలను ఇబ్బంది పెడుతూ సుపరిపాలన అని చెప్పడం కూటమి ప్రభుత్వానికి ఎంత వరకు సమంజసమని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ కళ్యాణి ప్రశ్నించారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని మండిపడ్డారు. నాలుగు లక్షల మంది ఉద్యోగాలు కల్పించామని స్పష్టంగా గవర్నర్ ప్రసంగంలో ఉందని వైసీపీ ఎమ్మెల్సీ అన్నారు.

దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. 'మేము ఉద్యోగాలు ఇచ్చామని ఎక్కడా చెప్పలేదు.. ఉద్యోగ అవకాశాలు కల్పించామనే చెప్పాం.. నియమించామని చెప్పలేదు' అని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు వాస్తవాలు మాట్లాడాలన్నారు. వాకౌట్ చేయెద్దని.. అన్నింటిపైనా చర్చిద్దామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం కావాలని అంటారు... మళ్ళీ ఇంగ్లీష్‌లో చెప్తే ఇబ్బంది అంటారని మంత్రి అన్నారు. గవర్నర్ ప్రసంగం తెలుగు అనువాదంలో తేడా ఉందని.. తప్పుంటే మార్చుకుంటామని చెప్పండి అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ ఎంపీలపై ఆధారపడి ఉందంటూ వైసీపీ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను మంత్రి లోకేష్ తప్పుబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి మద్దతు తెలిపామని స్పష్టం చేశారు. కేంద్రం మెడలు వంచి నిధులు తీసుకొస్తామని ఆనాడు పులివెందుల ఎమ్మెల్యే అన్నారని.. ఏమైందని అని ప్రశ్నించారు. ఐదేళ్లలో రాష్ట్రానికి చేసిందేంటి అని వైసీపీని నిలదీశారు. ఆనాడు రాష్ట్రాన్ని కాపాడాలని ప్రధాని మోదీని చంద్రబాబు, పవన్ కోరారని.. దానిలో భాగంగా ఇప్పుడు రైల్వేజోన్‌ను తీసుకొచ్చామని.. పోలవరం నిధులు, అమరావతికి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీఏ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా చాలా అవసరమన్నారు. ఎలాంటి కండిషన్లు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలకు కోసం టీడీపీ, జనసేన చేరామని.. అన్‌కండిషనల్‌గా మద్దతు తెలుపుతామన్నారు. ఐదేళ్లలో వైసీపీ తీసుకురాని నిధులను.. తొమ్మిది నెలలో రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అలాగే వైసీపీ నేతలకు కూడా మంత్రి స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరైతే చట్టాలను ఉల్లంఘించి టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడి చేశారో వారిని వదిలే ప్రసక్తే లేదని.. మార్క్ మై వర్డ్ అంటూ హెచ్చరించారు. ఏపీ శాసనమండలిలో ఇంగ్లీష్ మీడియంపై రగడ చోటు చేసుకుంది. ఇంగ్లీష్ మీడియం లేకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఎలా వస్తాయని వైసీపీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశ్నించగా.. హోంమంత్రి అనిత ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ సభ్యులు తెలుగును అవమానిస్తున్నారని మండిపడ్డారు. తెలుగు మీడియంలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత స్థానానికి వెళ్లారని.. ఆ విషయం వైసీపీ ఎమ్మెల్సీలకు తెలియదా అంటూ మండిపడ్డారు. వెంటనే వైసీపీ సభ్యులు తమ మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మంత్రులు గొట్టిపాటి, డోలా బాలవీరాంజనేయ స్వామి,తదతరులు కూడా వైసిపి అతస్యాల ప్రచారాన్ని ఖండించారు. అయితే మంత్రులు పదేపదే లేచి అడ్డుకోవడంపై ఛైర్మన్ మోషెన్ రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు.

## అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం

### దాడిలో ముగ్గురు మృతి...ఇద్దరికి తీవ్ర గాయాలు

మదనపల్లె, **ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి:

అన్నమయ్య జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. ఓబులవారిపల్లె మండలం గుండాలకోన వద్ద భక్తులపై దాడి చేశాయి. ఈ ఘటనలో ముగ్గురు భక్తులు మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. శివరాత్రిని పురస్కరించుకుని వై.కోటకు చెందిన భక్తులు ఆలయానికి నడుచుకుని వెళ్తుండగా వారిపై ఏనుగులు దాడి చేశాయి. మృతులను వంకాయల దినేష్, తుపాకుల మణమ్మ, చంగల్ రాయుడుగా గుర్తించారు. ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడటంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం ప్రకటించారు. ఏనుగుల దాడి ఘటనపై డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. ముగ్గురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రూ.5లక్షల పరిహారం ప్రకటించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే శ్రీధర్‌ను వై.కోటకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. అసెంబ్లీ నుంచి హుటాహుటిన అక్కడికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించాలన్నారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని అటవీశాఖ అధికారులను పవన్ ఆదేశించారు.

## ఏపీ ఫైబర్ నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య

**ఏపీ ఫైబర్ నెట్ లో కీలక పరిణామాలు**

**ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా**

**ఎండీ పదవి నుంచి దినేశ్ కుమార్ బదిలీ**

**తాజాగా కొత్త ఎండీని నియమించిన ప్రభుత్వం**



అమరావతి **ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి:

ఏపీ ఫైబర్ నెట్ లో నిన్న కీలక పరిణామాలు చోటుచేసుకోవడం తెలిసిందే. ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేయడం, ఫైబర్ నెట్ ఎండీ దినేశ్ కుమార్ ను రాష్ట్ర ప్రభుత్వం జీఏడీకి బదిలీ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్ కొత్త ఎండీగా ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ఆదిత్యను నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఫైబర్ నెట్ లో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో, కూటమి ప్రభుత్వం వాటిపై దృష్టి సారించింది. అదే సమయంలో... ఫైబర్ నెట్ లో ఛైర్మన్, ఎండీ మధ్య విభేదాల వ్యవహారం కూడా ప్రభుత్వాన్ని అసహనానికి గురిచేసింది. దీనికి సంబంధించిన నివేదిక సీఎం చంద్రబాబు వద్దకు చేరిన కొద్ది సమయంలోనే ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేయడం, ఎండీ పదవి నుంచి దినేశ్ కుమార్ ను తప్పించడం చకచకా జరిగిపోయాయి.

## జనసేనలో చేరిన తిరుపతి, ఒంగోలు వైసీపీ కార్పొరేటర్లు

వారికి పవన్ జనసేన పార్టీలోకి సాదర స్వాగతం పలికారు.

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లో గతంలో వైసీపీకి 43 మంది సభ్యుల బలం ఉంటే... ఇప్పుడది నాలుగుకి పడిపోయింది. ఇంతకుముందే మేయర్, డిప్యూటీ మేయర్ సహా 19 మంది కార్పొరేటర్లు జనసేనలో చేరారు. ఇప్పుడు మరో 20 మంది జనసేనలోకి రావడంతో ఒంగోలు కార్పొరేషన్ లో వైసీపీ ఉనికి నామమాత్రంనే ఉంది. ఇవాళ జరిగిన కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు బాలినేని ప్రణీత్ కూడా జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఇక, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నేతృత్వంలో తిరుపతి కార్పొరేటర్లు కూడా పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలోకి వచ్చారు. వారికి పవన్ కల్యాణ్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## జోగి రమేశ్, దేవినేని అవినాశ్ లకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

అమరావతి **ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి:

ఏపీ సీఎం చంద్రబాబు నివాసం, టీడీపీ కేంద్ర కార్యాలయంలపై దాడి కేసులపై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. వైసీపీ నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాశ్ సహా 20 మంది దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై సుప్రీం విచారించింది. వీరందరికీ సుప్రీం ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని, దేశం విడిచి వెళ్లవద్దని రమేశ్, అవినాశ్ లను ఆదేశించింది. వాదనల సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... నిందితులు మూడేళ్లుగా ముందస్తు బెయిల్ కానీ, బెయిల్ కానీ కోరలేదని... ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాతే కోర్టు మెట్లు ఎక్కారని తెలిపారు. ప్రభుత్వం మారడంతో తమ తప్పు బయట పడుతుందనే ఉద్దేశంతోనే కోర్టును ఆశ్రయించారని చెప్పారు. జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు ఇంటిపై దాడి చేయడమే కాక, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారని తెలిపారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అవినాశ్ ప్రధాన సూత్రధారి, పాత్రధారి అని చెప్పారు. అవినాశ్ దర్యాప్తుకు సహకరించడం లేదని తెలిపారు.

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మూడేళ్లుగా దర్యాప్తు చేయకుండా తాత్సారం చేశారని... తద్వారా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ను ఉల్లంఘించారని వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు పిటిషన్లు దాఖలు చేశారని... అయితే, ఇందులో కల్పించుకోవడానికి తమకు ఎలాంటి కారణాలు కనిపించడం లేదని చెప్పింది. నిందితులకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ... దర్యాప్తుకు సహకరించాలని ఆదేశించింది.

# కూటమి ప్రజల కోసం ఏర్పడింది... ప్రజల కోసమే పనిచేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

గౌరవ గవర్నర్ గారు ప్రసంగిస్తుంటే వైసీపీ నేతలు దారుణంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు గారు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "చంద్రబాబు గారికి హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైసీపీ నేతలు... గవర్నర్ గారు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా?

2024 ఎన్నికల తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే వైసీపీ నాయకులకు తగిన గౌరవం ఇవ్వాలని సీఎం గారు అందరికీ చెప్పారు. అదే బాధ్యతతో మేం మెలుగుతున్నాం. భవిష్యత్తులోనూ ఇదే ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపుకుని సభలో హుందాతనం ప్రదర్శిస్తాం. నిన్న సభలో వైసీపీ చేసిన రాద్ధాంతానికి గవర్నర్ గారు ఇబ్బందిపడి ఉంటే ఆయనకు ప్రభుత్వం తరఫున మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను" అని పవన్ పేర్కొన్నారు .వైసీపీ పాలనలో ఏపీ సంక్షోభంలో కూరుకుపోయిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యుల తీరు చూస్తే పాలసీ టెర్రరిజం గుర్తుకు వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం జరిగేటప్పుడు డిగ్నిటీని మెయింటెయిన్ చేయాలని రూల్ బుక్‌లో కూడా రాసి ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి జనసేన పార్టీ తరపున, వ్యక్తిగతంగా తన తరపున ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఇలాంటి సెషన్‌లు ఎప్పుడూ చూడలేదు... గొడవ ఎలా ఉంటుందో ఇప్పుడు చూడటమేనని పవన్ కల్యాణ్ అన్నారు. గతంలో గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్ ఉన్నప్పుడు తెలంగాణ అంశంలో ఇలాంటి గొడవ చూశానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అసలు అసెంబ్లీలో ఇలా ప్రవర్తించవచ్చా అని తనకు అనిపిస్తోందని అన్నారు. వైసిపి సభ్యులే ఈ రూల్‌ను బ్రేక్ చేస్తే ప్రజలకు ఏం చెబుతామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అసెంబ్లీలో గొడవలు జరిగితే కేసులు ఎందుకు పెట్టరని మంత్రి మనోహర్‌ను అడిగానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఇక్కడ సభ్యులపై కేసులు పెట్టడం లేదంటే అన్ని విషయాలు మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారనే కదా అని పవన్ కల్యాణ్ చెప్పారు. నిన్న వైసీపీ సభ్యులు గవర్నర్‌పై చేసిన గొడవ మంచిది కాదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్‌గా ఆయన ఉన్నప్పుడు ధైర్యం చేయగలరా, కళ్లల్లో చూడగలరా అని పవన్ కల్యాణ్ నిలదీశారు. నిన్న మీడియా ప్రతినిధులు తనను అడిగారు... వైసీపీ అనేది గొడవలకు పర్యాయపదమని విమర్శించారు. నిన్న అసెంబ్లీలో గొడవ జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్నేళ్లు వైసీపీ నేతలను తట్టుకొని నిలబడటం చూస్తే ఆయనకు హ్యాట్సాఫ్ చెప్పాలని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న వారి గొడవ చూస్తే ఎప్పుడైతే పేపర్లు విసిరేసి అక్కడికి వచ్చారో వివేకానంద రెడ్డి హత్య గుర్తుకువచ్చింది, ప్రజావేదిక, 200 ఆలయాల కూల్చివేతలు గుర్తుకువచ్చాయి, డాక్టర్ సుధాకర్ చనిపోవడం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు గుర్తుకువచ్చాయని పవన్ కల్యాణ్ చెప్పారు. పత్రికాధిపతులపై దాడులు, టీడీపీ నేతలపై జరిగిన దాడులు, 53రోజులు చంద్రబాబును జైల్లో పెట్టిన విధానం గుర్తుకు వచ్చింది, అమరావతి రైతులును పెట్టిన హింస గుర్తుకువచ్చిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 26 ఫిబ్రవరి 2025

# మహిళా సాధికారిత పోటీల పోస్టర్ విడుదల.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 25:
నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో మార్చి 8వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవ%శీ% సందర్భంగా లిమహిళా సాధికారత-ఉమెన్స్ డే క్రియేటివ్ కాంటెస్ట్ అంశంపై నిర్వహించే పోటీల పోస్టర్ ను మంగళవారం నాడు రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి డైరెక్టర్ హేమంత్ రెడ్డి సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి ఏడాది మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఉన్న ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నామని కానీ ఈ సంవత్సరం డిజిటల్ ప్లాట్ఫామ్, మీడియా విస్తృతంగా విద్యార్థులకు అందుబాటులో ఉండడం వల్ల డిజిటల్ ప్లాట్ ఫామ్ పై ఉమెన్స్ డే క్రియేటివ్ కాంటెస్ట్ పేరుతో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

1. ఇంస్టాగ్రామ్ డిజిటల్ పోస్టల్ మేకింగ్
2. ఇంస్టాగ్రామ్ రీల్ మేకింగ్ (30 to 60 సెకండ్స్)
3. యూట్యూబ్ వీడియోలు (5 మినిట్స్)

అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చేసిన వీడియోలు మార్చి ఐదో తారీకు లోపు సబ్మిట్ చేయాలని అన్నారు. ఈనాడు ఎలక్ట్రానిక్ మీడియా కానీ డిజిటల్ ప్లాట్ఫార్ములు గాని విద్యార్థులకు



విరివిగా అందుబాటులో ఉన్నాయి డిజిటల్ మేకింగ్ లో అవగాహన కలిగిస్తూ ఎలక్ట్రానిక్ మీడియాలో ఉన్న అనేకమైన ఉద్యోగ అవకాశాలు పట్ల ఆసక్తిని కలిగించడం డిజిటల్ ప్లాట్ ఫామ్ లో యువత వ్యక్తిత్వ వికాసానికి వారిలో ఉన్న సృజనాత్మకతను ఉపయోగించుకోవడానికి అనుకూల దృక్పథం లో కూడా ఎలా ఉపయోగించుకోవాలో అవగాహనపై ఆసక్తిని కలిగించడంపై శ్రీ హేమంత్ రెడ్డి డిజైన్ చేసిన విధంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించారు. కళాశాల డైరెక్టర్ శ్రీ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉమెన్స్ డే క్రియేటివ్ కాంటెస్ట్ లో విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ మంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ఈనాడు అందుబాటులో ఉన్న ఇంటర్నెట్ డిజిటల్ ప్లాట్ ఫామ్ రంగాలలో కూడా వారు రాణించాలంటే ఇలాంటివి సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహకరమైన బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ కూడా మార్చి 8వ తారీఖున జరిగే కార్యక్రమంలో అందజేయడం జరుగుతుందని అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి ప్రగతి మాట్లాడుతూ ఒక నూతన దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని పోటీలను నిర్వహిస్తున్నామని విద్యార్థులు తమలో దాగిన ప్రతిభను వెలికి తీసే ఇలాంటి మంచి వేదికలను ఉపయోగించుకోవాలని ఆసక్తిని కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ యు వి ఎస్ కుమార్, డాక్టర్ లలితా సరస్వతి అధ్యాపకులు పాల్గొన్నారు.

# నస్యం ఫ్యామిలీతోనే నంద్యాల అభివృద్ధి.!

### -నందనవనంగా మారుతున్న 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్, నందమూరి నగర్.

### 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:**
నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ మరియు నందమూరి నగర్ వార్డు నందు నస్యం ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు అన్నారు. ఈ



కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారం వచ్చిన కొద్దీ రోజుల లోపే నస్యం ఫ్యామిలీ ఆధ్వర్యంలో వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రమణ,జాఫర్, మహేష్,చరణ్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెంచుల అభివృద్ధికి నిధుల కొరత లేదు

### -చెంచుల రాజధాని పెచ్చేరువులో చెంచులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఫిబ్రవరి 25:
నల్లమల అరణ్యంలోని చెంచుల అభివృద్ధికి నిధుల కొరత లేదని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం చెంచుల సంక్షేమం కోసం ప్రత్యేక కొత్త పథకం ఏర్పాటు చేసి వారి అభివృద్ధి, సంక్షేమం కోసం అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
శ్రీశైలం పాదయాత్రగా వెళ్ళుతూ నల్లమల అరణ్యంలోని చెంచుల రాజధాని పెచ్చేరువు చెంచుగూడెంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెంచు మహిళలు, గూడెం పెద్దలతో వారి సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. క్రూర మృగాలు, విష సర్పాల మధ్య కనీస వసతులకు దూరంగా బ్రతుకుతున్నామని, అటవీ అధికారుల వేధింపులు తొలగించాలని, ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణం పనులు చేయకుండా అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని, తదితర సమస్యలను వినతి పత్రం ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి చెంచు



మహిళలు అందించారు.
ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ 20 రోజుల క్రితమే నంద్యాల పార్లమెంట్ పరిధిలోని చెంచులకు 600 లకు పైగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పక్కా గృహాలు మంజూరు చేయడం జరిగిందని, సిద్దేశ్వరం, బలపాలతిప్ప, జానాలచెంచు గూడెంలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 4.40 కోట్ల తో తారు రోడ్డు మంజూరు చేయడం జరిగిందని, రూ. 1.50 కోట్ల నిధులతో ఈ గూడెంలలో విద్యుత్ సరఫరాకు నిధులు మంజూరు చేయించి కరెంటు పనులు పూర్తి చేశామన్నారు. చెంచు చిన్నారులను బడులకు పంపించేందుకు, వారిలో అవగాహనా కల్పించేందుకు తాను చెంచు గూడెంలలో పర్యటన చేశానని ఆమె అన్నారు. గిరిజన పాఠశాలల్లోని సమస్యలు కూడా పరిష్కరిస్తాం అన్నారు. నంద్యాల జిల్లా లోని 46 చెంచు గూడెంలు అభయారణ్యం ( కోర్ ఏరియా ) నిషేదిత పరిధిలో ఉన్నాయని పులుల సంరక్షణతో పాటు చెంచుల అభివృద్ధి కూడా ముఖ్యమని, అటవీ చట్టాలకు లోబడి వారి అనుమతితో చెంచుల బాగుకోసం కూడా కృషి చేస్తాం అన్నారు. కొందరు అటవీ అధికారులు చెంచులను ఇబ్బంది పెడుతున్నారని తనకు ఫిర్యాదు రావడంతో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. శ్రీశైలం లోని ఐటీడిఏ ను ప్రక్షాళన చేసి, అక్కడ గిరిజనేతర ఉద్యోగులను తొలగించి గిరిజన ఉద్యోగులను మాత్రమే ఐ టీ డి ఏ లో విధులు నిర్వహించేలా చూడాలని ఎంపీ శబరి ని చెంచు గూడెం ల పెద్దలు కోరగా మీ డిమాండ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొని పోతా అని ఎంపీ శబరి హామీ ఇచ్చారు. గత వైసీపీ పాలనకన్నా మెరుగైన సేవలు చెంచులకు టీడీపీ ప్రభుత్వం అందిస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.

# పారామెడికల్ కోర్సులకు దూరమైతున్న పేద విద్యార్థులు.!

### పేద విద్యార్థుల తల్లిదండ్రుల కు ఫీజుల మోత.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:**
డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నాలజీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ టెక్నాలజీ డిప్లొమా ఇన్ ఆప్తాల్మిక్ అసిస్టెన్స్ బీఎస్సీ కార్డియక్ కేర్ టెక్నాలజీ బీఎస్సీ రెనల్ దయా లిసిస్ టెక్నాలజీ పారా మెడికల్ కోర్సులను అందిస్తున్న విషయం. పారామెడికల్ కోర్సులు,



వైద్యులకు సహాయం చేయడానికి శిక్షణ పొందే కోర్సులు. వీటి ద్వారా, వైద్యులకు క్లినికల్ దృశ్యాలలో సహాయం చేయగల నిపుణులుగా మారవచ్చు. రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదువుకుని మంచి భవిష్యత్తు ఏర్పరచుకోవాలని విద్యారంగంలో అనేక నూతనమైనటువంటి మార్పులకు శ్రీకారం చుట్టారు. అయితే పారామెడికల్ నిర్వహిస్తున్న కాలేజీ యాజమాన్యం పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. పారామెడికల్ కోర్స్ లో నూతనంగా చేరే విద్యార్థులకు ఒకేసారి ఫ్లీజ్ చెల్లించాలి లేకపోతే మా కాలేజీలో విద్యార్థులను చేర్పించుకోమని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. దీనితో పేద విద్యార్థులు చదువులకు దూరమై ఇంటి దారి పట్టి కూలి నాలి చేసుకునే దుస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే చర్యలు తీసుకొని పారా మెడికల్ కాలేజీ ల యాజమాన్యాలకు తగుచూచన సలహాలు అందించి ఇన్స్టాల్మెంట్ గా ఫీజులు చెల్లించే అవకాశం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

# చిన్నచిన్న పరిశ్రమల ద్వారా జీవనోపాధి

**ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 25:**
చిన్నచిన్న పరిశ్రమల ద్వారా జీవనోపాధి లభిస్తుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జవహర్ బాబు పేర్కొన్నారు. మండలంలోని బుక్కాపురం వద్ద ఉన్న స్రవంతి మండల ఐక్య పొదుపు భవనం నందు పొదుపు మహిళలకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల



ద్వారా మహిళలు చిన్న చిన్న / కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అభివృద్ధి పథంలో నడిచే అవకాశం ఉందన్నారు. చిన్న పరిశ్రమల పెద్ద పరిశ్రమలుగా అవతరించి అవకాశం లేకపోలేదు అన్నారు. మహిళా శక్తితో సాధించలేనిది ఏమీ లేదని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పొదుపు మహిళలకు సూచించారు. పొదుపు సంఘాలకు ప్రభుత్వం చేయూత ఇవ్వడమే కాకుండా ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు. ఉత్పత్తులను తయారు చేయడమే కాక మార్కెటింగ్ సౌకర్యం ఇతర అంశాలపై పొదుపు భవనంలో శిక్షణ ఇచ్చారు. బ్యాంకు రుణాలు పొందడం ఎలా అనే అంశంపై ఎల్ డి ఎం రవీంద్రబాబు శిక్షణలో పాల్గొన్న పొదుపు సంఘాల మహిళలకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దౌలత్ ఏపీఎం తిరుపాల్ రెడ్డి ఐపిఓ చంద్రశేఖర్ వెలుగు ఏరియా కోఆర్డినేటర్ నాగేంద్ర ప్రసాద్ స్కిల్ డెవలప్మెంట్ నుండి హుస్సేన్ ,అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల 13 , 20 వార్డులలో పర్యటన నిర్వహించిన ఎన్.ఎం.డి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:
నంద్యాల వార్డు పర్యటనలో భాగంగా స్థానిక 13 వ వార్డు , నాగులకట్ట , టెక్క , భరత్ మాత టెంపుల్ వీధి , 20 వ వార్డు లలితనగర్ నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యటించి ప్రజలు అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని , త్రాగునీరుకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వార్డులలో కృంగిపోయిన కరెంటు స్తంభాలు, వేలాడుతూ కరెంటు తీగలు వీధీ దిపాలు లేక రాత్రుల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని . వర్షం పడితే ఇళ్ల మధ్యలో వర్షపు నీరు నిల్వ ఉండటం , పార్క్ మొత్తం కంపతో నిండిపోవడం , కంప చెట్లు ఏపుగా పెరగడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని. అందుకే మన ఊరు మన బాధ్యత అను కార్యక్రమంలో భాగంగా ఎన్ఎండి ఫిరోజ్ 13 ,20 వార్డులలో పర్యటనకు చేరుకోవడంతో వార్డు నాయకులు కార్యకర్తలు





సచివాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్ఎండి ఫిరోజ్ వార్డు మొత్తం ఇంటింటికి తిరిగి ప్రజలను నేరుగా కలుసుకొని వాళ్ళ సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ వార్డులో ఉన్న వివిధ సమస్యలను ఎన్ఎండి ఫిరోజ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎన్ఎండి ఫిరోజ్ ఏళ్ల తరబడిగా నెలకొన్న కఠిన సమస్యల గురించి ప్రభుత్వ అధికారులతో అక్కడికక్కడే చర్చించి వాటిని త్వరతగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయ్యాలని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 వ వార్డు ఇంచార్జి మధు సాయి , 20 వార్డు ఇంచార్జి సుంకన్న , వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, మునియార్ ఖలీల్, కామిని మల్లికార్జున, దీపక్ రెడ్డి, బాల వీరయ్య ,రుద్ర, 19 వార్డు పొన్నపురం కాలనీ ఇంచార్జి షేక్ మున్న , తోటరామయ్య , రాంరెడ్డి , 41 వ వార్డు టిడిపి నాయకురాలు పద్మ , పావని మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వం మీడియాపై పక్షపాత ధోరణి మానుకోవాలి..!

**-స్పీకర్, ప్రభుత్వం పునారాలోచించాలి.**
**-ఏపీయూడబ్ల్యూజే, నంద్యాల.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:
రాష్ట్ర శాసనసభ సమావేశాలకు కొన్ని చానల్స్, పేపర్ల రిపోర్టర్లను అనుమతించకపోవడంపై ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్ సుందర్ లాల్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ బాషా, ఎలక్ట్రానిక్ మీడియా



అధ్యక్షులు సివి చలంబాబు తప్పుపట్టారు. ఈ విషయంలో స్పీకర్ నిర్ణయం సరైనది కాదన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ విషయంలో వీరు కూడా చేస్తున్నారని, అలాగే ముఖ్యమంత్రి అధికారిక సమావేశాలకు కూడా కొన్ని పత్రికలు, చానల్స్ ను పిలవకపోవడం తగదన్నారు. స్పీకర్, ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు, అసెంబ్లీ సమావేశాలకు టీవీ9, ఎన్టీవీ, టెన్ టీవీ, సాక్షి టీవీ, సాక్షి పేపర్ తో పాటు మిగిలిన అన్ని చానల్స్, పేపర్స్ కు అనుమతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# రైతు ప్రాముఖ్యతను తెలిపే ప్రాజెక్ట్ రూపొందించిన లీడర్స్ మోడల్ స్కూల్ విద్యార్థి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:**
సైఫుల్లా, విద్యార్థుల మేధోశక్తి పెంపొందించలన్నా ముఖ్య ఉద్దేశ్యం నంద్యాల పట్టణం స్థానిక ఫరూక్ నగర్ లోని లీడర్స్ మోడల్ స్కూల్ నందు కరస్పాండెంట్ దీపాలి జాదవ్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5వ తరగతి చదువుతున్న ఖాలీద్ సైఫుల్లా రైతుల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ రైతు పండిస్తేనే జీవన మనుగడ సాధ్యమని రూపొందించిన ప్రాజెక్టు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# బండి ఆత్మకూరులో ఎం ఎస్ పి అండ్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నిర్మాణం



**ఆంధ్ర ప్రగతి పండితుకూరు ఫిబ్రవరి 25:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలో ఎమ్మార్పీఎస్ అండ్ ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి పూల సుబ్బయ్య అధ్యక్షతన ఎంఎస్పి అండ్ నూతన కమిటీల నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి భాషాపోగుల. దరగయ్య మాదిగ పాల్గొని మందకృష్ణ మాదిగ గారు రాబోయే రోజుల్లో ఏ కార్యక్రమం అయిన భవిష్యత్తులో వర్గీకరణ సాధన కోసం ఇచ్చిన మనమందరం అన్నగా రి ఆదేశాల మేరకు నడుము కట్టి ముందుకు కొనసాగాలని అందుకోసం గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని విభాగాల కమిటీలను పునర్ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు వాదం నాగ శేషులు మాదిగ ఎమ్మెస్ పి ప్రధాన కార్యదర్శి పూల వెంకటసుబ్బయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మదనపల్లి బుజ్జి మాదిగ ఎంఎస్పి కార్యదర్శి షాబోలు రామారావు ఎం ఎస్ పి మండల ప్రధాన కార్యదర్శి మిద్దెల వరదరాజు మాదిగలు పాల్గొని నూతన కమిటీ లను ఎన్నుకున్నారు. ఎం ఎస్ పి కమిటీ మండల అధ్యక్షులు అడ్డాకుల చిట్టెన్న అధికార ప్రతినిధిగా అడ్డాకుల సుబ్బరాయుడులను ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బాలస్వామి అధికార ప్రతినిధిగా సురేష్ లను విద్యార్థి సంఘం అధ్యక్షులుగా నాగేంద్ర మాదిగలను మరియు మూడు కమిటీలకు సంబంధించిన మిగతా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# సివిల్ సప్లై హమాలీల కూలి రేట్ల నిధులను విడుదల చేయాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:
సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచి వెంటనే ఇవ్వాలని, 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను వెంటనే విడుదల చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు పట్టణ కార్యదర్శి కె. మహమ్మద్ గౌస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెండవ రోజు సివిల్ సప్లై గోడౌన్ హమాలీ కార్మికులు ఎమ్. ల్. యస్ పాయింట్ దగ్గర నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి గోపాల్, స్వాములు తో పాటు మరో ముప్పై ఐదు మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి కె. మహమ్మద్ గౌస్,యూనియన్ కార్యదర్శి గోపాల్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్న నేటి వరకు గత ప్రభుత్వం పెంచిన కూలిరెట్ల ను విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. శివరాత్రి, రంజాన్ పండుగలు వస్తావున్నా ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచన చేయడం లేదని ఎం తినాలో పిల్లలకు ఎం పెట్టాలో అర్థము కావడం లేదని ఆందోళన చెందుతున్నామని అన్నారు. గత 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను విడుదల చేయకపోవడం వలన హమాలి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రతి ఒక్కరికి ప్రతినెల బియ్యం సరఫరా కావాలంటే రేయింబవళ్లు కష్టపడుతున్న కూలీల పట్ల ఇంత నిర్లక్ష్యం సరైంది కాదని అందరికీ బియ్యం సరఫరా చేసి కడుపు నింపుతున్న కూలీల పట్ల కడుపు నింపాల్సిన ప్రభుత్వం కడుపు మాడుస్తుందని పనిచేయండి అని నిమ్మకు నిరెత్తినట్లు నిర్లక్ష్యంగా ఉండడం సరైంది కాదని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె ఈనెల 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అప్పటికి పరిష్కారం కాకపోతే మార్చి 7న విజయవాడలోని డిఎం కార్యాలయం ముట్టడి చేయడం జరుగుతుందని, అప్పటికి దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా నిరవధిక సమ్మె కైనా దిగాల్సి వస్తుందని ప్రజల ఇబ్బందులు పడతారని ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత వస్తుంది వెంటనే ప్రభుత్వం కళ్లు తెరిచి సివిల్ సప్లై హమాలీ కూలిరేట్లను పెంచి వెంటనే అమలు చేయాలని అన్నారు

# నంద్యాల ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇస్తాం.!

## -నంద్యాలలో ఆక్సిడెంట్ తో మరొక్కప్రాణం పోకూడదు.

**- ఏ తల్లికి పుత్రశోకం కలగకూడదు. -నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:
నంద్యాల ప్రజల ప్రాణాలకు విలువ తెలిసిన నిజమైన నాయకుడిగా ఎన్ ఎండి ఫిరోజ్ హుటాహుటిన స్పందించి అధికారులను అప్రమత్తం చేసి టెక్కె రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లు వేయించారు. నంద్యాల పట్టణంలోని టెక్కె రోడ్డు గత ఐదేళ్లుగా ఆక్సిడెంట్ల కారణంగా అనేక కుటుంబాలకు విషాదాన్ని మిగిల్చింది. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల ఎన్నో ప్రాణాలు పోయాయి, అనేక మంది గాయాలపాలయ్యారు. వారి ఆర్తనాదాలు అధికారుల చెవిన పడలేదా పాలకులకు ప్రజల బతుకులు పట్టవా అంటూ ప్రజలు ఎన్నో సార్లు గత ఎమ్మెల్యే ఇంటిచుట్టూ ప్రదక్షణాలు చేసిన ఫలితం లేకపోయింది. ఇటీవల మరో అమాయక ప్రాణం ఈ నిర్లక్ష్యానికి బలవ్వడంతో, టెక్కె వాసుల బాధను అర్థం చేసుకున్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ వెంటనే స్పందించారు. కాలయాపన చెయ్యకుండా తక్షణమే అధికార యంత్రాంగం చేత తెలుగుదేశం పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, వార్డు ఇంచార్జ్ మధు సాయి తో కలిసి తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. ఈ చర్యతో నంద్యాల



ప్రజలు %d% స్థానికులు మాట్లాడుతూ.. ఒక్క ప్రాణమైనా కాపాడగలిగితే, అదే నిజమైన నాయకత్వం!" అని భావించిన ఎన్ ఎండి ఫిరోజ్ , మరో కుటుంబం కన్నీళ్లు పెట్టుకోవాల్సిన పరిస్థితిని అడ్డుకున్నారు. ఈ సమస్యను నేటికీ పట్టించుకోని గత పాలకులు కావలా లేక తక్షణం ఇలా స్పందించే నాయకులే ప్రజలకు కావాలా? అంటూ నంద్యాల ప్రజలు ఫిరోజ్ కు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ నాయకత్వం అనేది పదవిలో ఉండటమే కాదు, ప్రజలకు అండగా నిలబడటమేనంటూ నంద్యాల ప్రజలు "ఇలాంటి నిజమైన నాయకులే మన భవిష్యత్తును సురక్షితంగా మలుస్తారని నంద్యాల



ప్రజలు వాపోతున్నారు. సమస్య వచ్చినప్పుడు వెనక్కి తగ్గకుండా ప్రజల కోసం ముందడుగు వేయడమే నిజమైన నాయకత్వమంటూ ఎన్ని ఎండి ఫిరోజ్ నిరూపించారాని ఈ సందర్భంగా వారికి స్థానికులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్ అహ్మద్ , తెలుగుదేశం పార్టీ వార్ ఇంచార్జ్ మధు సాయి, ఆర్ అండ్ బి అధికారులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన గ్రామీణ వైద్యులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:** నంద్యాల పట్టణం నుండి మహానంది వెళ్లే దారిలో చెరువు కట్ట వద్ద వినాయక గుడి దగ్గర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు నంద్యాల జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేసినట్లు నంద్యాల జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు రెడ్ క్రాస్ నంద్యాల సబ్ బ్రాంచ్ చైర్మన్ రొక్కం నాగేశ్వరరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు యాకూబ్ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలుడు పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు మరియు గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు పెద్ద కొట్టాల శ్రీనివాసులు, ఈశ్వర్, నయూమ్, మధు, నాగరాజు, ఏసేపు తదితర గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# గీటురాయి ప్రత్యేక సంచికను ఆవిష్కరణ.

**-ఆవిష్కరించిన జమాఅతె ఇస్లామీ స్థానిక అధ్యక్షులు అబ్దుల్ సమద్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:** తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో తెలుగు రెండు రాష్ట్రాలలో వెలువడుతున్న "గీటురాయి" రమజాన్ ప్రత్యేక సంచికను నంద్యాల జమాఅతె ఇస్లామీ కార్యాలయంలో జమాఅతె ఇస్లామీ హింద్ యూనిట్ అధ్యక్షులు అబ్దుల్ సమద్, జిలా నాజిం సీ.యం జక్రియా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా అబ్దుల్ సమద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ రమజాను మాసంలో గీటురాయి పత్రిక విలువైన వ్యాసాలు, కథలతో కలర్ ఫుల్ గా తీర్చుదిద్దబడిందని రంజాన్ ప్రాశస్త్యం ఈ వ్యాసాల్లో దర్శించ వచ్చని తెలుపారు. గీటురాయి వారపత్రిక వెల రు.30/- కాపిలకు జి.జైనుల్లా (8985291341)ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జకరియా, జైనుల్లా, అయ్యూబ్, మహిళా నాజిమా శ్రీమతి అమ్ముస్సలామ్ తదితర మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన వీఆర్ఏ తలారి రాముడు కుటుంబానికి న్యాయం చేయాలి

ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 25:
డోన్ డివిజన్,అవుకు మండలం,ఉప్పలపాడు గ్రామంలో భూ సర్వేలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యుత్ ప్రమాదానకి గురై మృతి చెందిన ఉప్పలపాడు గ్రామ విఆర్ఏ తలారి రాముడు (56) కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,ఎపి.గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డోన్ డివిజన్ నాయకులు టి.రామచంద్రుడు,ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి బి.రామనాయుడు,డోన్ మండల ఉపాధ్యక్షులు శివశంకర వరప్రసాద్, సహాయ కార్యదర్శి రంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డోన్ ఆర్డీవో కార్యాలయం నందు డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి.అంజన్ బాబు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో భూ సమగ్ర సర్వేలో భాగంగా సోమవారం భూములను సర్వే



చేసేందుకు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళుతున్న సమయంలో తలారి రాముడు భుజంపై ఉన్న భూములను కొలతలు కొలిచే ఇనుప పరికరం రోవర్ పొలంలో క్రిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందేనన్నారు. తలారి రాముడు ఉప్పలపాడు గ్రామంలో గత 30 సంవత్సరాలుగా గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. అతనికి భార్య తలారి లక్ష్మీదేవి,ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు సంతానం ఉండగా వారిలో కుమారుడు రవి కుమార్,కుమార్తె రాజేశ్వరి పుట్టుకతోనే వికలాంగులని వారు జీవితాంతం మంచానికే పరిమితం అని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తలారి రాముడు కుటుంబంలో ఒకరికి తక్షణమే ఉద్యోగం ఇవ్వాలని,50 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని,అదేవిధంగా విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతున్నా పట్టించుకోక నిర్లక్ష్యంగా వ్యవహరించి తలారి రాముడు మృతికి కారకులైన విద్యుత్ అధికారులపై సమగ్ర విచారణ జరిపించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్,ప్యాపిలి విఆర్ఏలు రవికుమార్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా శాంతి గో సంరక్షణ శాలకు ఫ్యాన్లు విరాళం

**-అందించిన స్ఫూర్తి సేవా సమితి సభ్యులు.**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 25:** కర్నూలు జిల్లా చిన్న టేకూరు గ్రామ శివారులో పూజ్య గురువులు శ్రీ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతి గో సంరక్షణ శాలకు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పదిహేను విలువ చేసే 7 ఫ్యాన్లను అందించారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈ ఫ్యాన్లును దాతల సహకారంతో అందించామని స్ఫూర్తి సభ్యులు తెలిపారు. గోమాత సకల దేవతలకు నిలయమని గోవులకు సేవ చేయడం చాల శు భకరమని, గోసేవలో భాగంగా ఫ్యాన్లను ఇచ్చిన దాతలకు, సేకరించిన స్ఫూర్తి సేవా సంస్థ వారికి గోశాల పర్యవేక్షకులు సుబ్బారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ తాలూకా ఎన్టీఆర్ సేవా సమితి ఉపాధ్యక్షులు రంగారెడ్డి, స్ఫూర్తి సేవా సంస్థ సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, వాల్మీకి సురేష్, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాల బందోబస్తు ఏర్పాట్లను పరిశీలన..!



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఫిబ్రవరి 25:
నంద్యాల జిల్లా శ్రీశైలం నందు జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రేపు జరగనున్న పాగాలంకరణ కార్యక్రమంనకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీమతి రాజకుమారి గణీయా , నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, భక్తులు, ప్రజలు రానున్న సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.
భక్తులు కూర్చునే ప్రదేశాలను , ప్రవేశం , నిష్క్రమణ ప్రదేశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.
భక్తులు కుర్చునేందుకు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 26 ఫిబ్రవరి 2025

# దళారులకు అడ్డా మారిన..
# నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం.!

- మ్యారేజ్ సర్టిఫికెట్ కావాలా
- తెలిసిన వారికి 3 వేలు...ఇతరులకు 5 వేలు.
- కీలకంగా మారిన ఇద్దరు డాక్యుమెంట్స్ రైటర్స్.
- ఇద్దరి డాక్యుమెంట్ రైటర్స్ సిబ్బందిని కలిస్తే సర్టిఫికెట్ వస్తుంది.
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ చెప్పిందే వేదం.
- డాక్యుమెంట్ రైటర్స్ తోకార్యాలయం నిత్యం కళ, కళ.
- ఫైల్ ను బట్టి ధర నిర్ణయించేది డాక్యుమెంట్ రైటర్స్.
- భారీ కిరాయి చెల్లిస్తూ ఓ కాంప్లెక్స్ ను అడ్డా గా మార్చుకున్న డాక్యుమెంట్స్ రైటర్స్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 25:** గత కొన్ని నెలలుగా నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం అనేక సంచలనాలకు పేరుగాంచింది. జీవితంలో పెళ్లి మధురమైన ఘట్టం...వివాహం చేసుకున్న నవదంపతులకు కళ్యాణ మండపాల్లో పెళ్లికి సంబంధించిన సర్టిఫికెట్ ఇస్తారు.ప్రభుత్వం ఇటీవల నూతన వధూవరులకు మ్యారేజ్ సర్టిఫికేట్ తప్పని సరిగా ఉండాలని నియమం పెట్టింది.పెళ్లి జరిగిన తర్వాత నెల రోజుల లోపు మున్సిపల్ కార్యాలయాల్లో,నెల తర్వాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మ్యారేజ్ సర్టిఫికేట్ తీసుకోవాల్సింది.నూతన దంపతులకు తప్పనిసరిగా మ్యారేజ్ సర్టిఫికేట్ అవసరం కావడంతో ఆయా కార్యాలయాల్లో పైసలు లేనిదే సర్టిఫికెట్ ఇచ్చే స్థితిలో అధికారులు కనిపించడం లేదు.తెలిసిన వారికి 3 వేలు,ఇతరులకు 5 వేలు తీసుకుంటున్నారు.అలసించినా ఆశాభంగం అన్న చందంగా దళారులను ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారు.వివరాల్లోకి వెళితే నంద్యాల ప్రాంతంలో ఇటీవల జరిగినా పెళ్లిళ్లకు సంబంధించిన కొందరు మ్యారేజ్ సర్టిఫికేట్ తీసుకొని వారు అడిగినంత ఇచ్చుకున్న సంఘటనలు వెలుగుచూశాయి. ఇటీవల కాలంలో సాఫ్ట్ వేరే ఉద్యోగాల్లో స్థిరపడి వివాహం చేసుకున్నవారు అధికం కావడంతో లక్షల్లో జీతాలు ఉంటాయని మ్యారేజ్ సర్టిఫికేట్ లంచావతారం వెలుగు చూసింది.ప్రధానంగా నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో మ్యారేజ్ సర్టిఫికెట్ కావాలంటే ఇద్దరు డాక్యుమెంట్స్ రైటర్స్ కీలకంగా వ్యవహరిస్తున్నారు.గతంలో వారిపై ఎన్నో ఆరోపణలు రావడంతో వెనుక ఉండి వారివద్ద పని చేస్తున్న సిబ్బందిని మధ్య దళారులుగా వ్యవహరిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ప్రభుత్వానికి మాత్రం 180 రూపాయలు చలానా కట్టించుకొని ఒకొక్క మ్యారేజ్ సర్టిఫికేట్ 3 నుంచి 5 వెలు తీసుకొని చేస్తున్నారు.ఆదారాలు కావాలన్నా నిరూపించగలను.చెప్పుకుంటే మర్యాద పోతుంది ఒక పాత్రికేయునీ బంధువు కూతురు వివాహం జరిగి ఏడాది అయింది.మ్యారేజ్ సర్టిఫికేట్ కోసం డాక్యుమెంట్ రైటర్స్ ఉండే ప్రాంతంలో ఒకరివద్ద సంప్రదిస్తే 3 వెలు ఇస్తే కానీ పనిజరగదు,ఒక వేళ మీరు డైరెక్ట్ గా వెళితే పని జరగదని చెప్పడంతో అవసరం కాబట్టి వారు అడిగినంత ఇచ్చుకోని సర్టిఫికెట్ తీసుకొని వెళ్ళారు.నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు.నిత్యం మూడు పువ్వులు,అడు కాయలుగా డాక్యుమెంట్స్ రైటర్స్ తో కిట,కిట లాడుతూ కనిపిస్తారు.ప్రతి ఫైల్ కు ఒక రేట్ ఫిక్స్ చేసి ఆ ధర ఇస్తే కానీ రిజిస్టర్ కావు.ప్రభుత్వం డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయంలోకి రాకూడదు అని చెప్పినా ఒక వేళ కొత్తగా సబ్ రిజిస్ట్రార్ లు వచ్చినా చెప్పేది ఒక్కటే డాక్యుమెంట్ రైటర్స్ ను కార్యాలయంలోకి రానివ్వం అంటూనే వారు లేనిది పని జరగదు.డాక్యుమెంట్ రైటర్స్ కు ఆదాయం లేకుంటే భారీ బాడుగకు పెట్టీ కార్యాలయాలు నిర్వహిస్తున్నారంటే అర్థం అవుతుంది.కొన్ని కార్యాలయాలు చూస్తే మతిపోతుంది.భారీ కిరాయిలు చెల్లిస్తూ ఓ కాంప్లెక్స్ ను అడ్డగా మార్చుకున్నారంటే వారి ఆదాయం ఎంతో తెలుస్తోంది.ఇటీవల కాలంలో ఇదే సబ్ రిజిస్ట్రారు లు సస్పెండ్ కావడం విశేషం.అధికారులు దృష్టి పెట్టీ మ్యారేజ్ సర్టిఫికెట్స్ లంచాలు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఒక విషయం మాత్రం నిజమండీ.పోస్టింగ్ రావాలంటే నేతలకు భారీగా ముడుపులు ఇస్తేకని పోస్టింగ్ ఇవ్వరు అని అధికారులు చెప్పుకోవడం విశేషం.అంతే కాదంటా ప్రతి నెల నేతలు చెప్పినా కప్పం కట్టాల్సిందేనని కొందరు అధికారులు బాధపడుతూ చెప్పడం విశేషం.ఒక్క సబ్ రిజిస్టర్ కార్యాలయం కాదండోయ్ ఆదాయం వచ్చే ప్రతి కార్యాలయం నుంచి ప్రతినెల అధికారులు కప్పం చెల్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## శ్రీశైలం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఆంధ్ర ప్రగతి నంద్యాల/ శ్రీశైలం ఫిబ్రవరి 25: పాగాలంకరణ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి పలు సూచనలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా , నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ నంద్యాల జిల్లా శ్రీశైలం నందు జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రేపు జరగనున్న ముఖ్యమైన పాగాలంకరణ కార్యక్రమానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు.పాగాలంకరణలో రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, భక్తులు, ప్రజలు రానున్న సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రేక్షకులు కూర్చునే ప్రదేశాలను మరియు ప్రేక్షకులు వచ్చు ప్రదేశాలలో వెళ్ళు ప్రదేశాలలో ఎలాంటి తొక్కిసలాటకు, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ,భక్తులు కూర్చునేందుకుకు అన్ని సదుపాయాలు కల్పించాలి. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించిన నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ అనంతరం స్వామి అమ్మవార్ల గజవాహన సేవలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భర్త పుణ్యస్నానం కోసం భార్య విన్యాసం

### వీడియో కాల్ చేసి... సంగమంలో ఫోన్ ముంచిన మహిళ

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి **25** ఆంధ్ర ప్రగతి: ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవోపేతంగా కొనసాగుతోన్న కుంభమేళా తుది దశకు చేరుకున్న వేళ..ఓ విచిత్ర ఘటన చోటు చేసుకుంది. నేటితో ముగియనున్న ఆధ్యాత్మిక వేడుకకు దేశ విదేశాల నుంచి కోట్లాది మంది తరలి వచ్చి పవిత్రస్నానాలు ఆచరిస్తున్నారు. కన్నుల పండువగా కొనసాగుతోన్న ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరుకాలేకపోయిన తమ వారి కోసం పలువురు తమ సృజనాత్మకతకు పదును పెడుతూ చేస్తోన్న వినూత్న చర్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్నాయి. ఇటీవల కొందరు తమ కుటుంబ సభ్యుల ఫొటోలను పవిత్ర సంగమంలో ముంచగా.. మరికొందరు తమవారి పేర్లను చెబుతూ పుణ్యస్నానాలు చేయిస్తున్నారు. తాజాగా ఓ మహిళ చేసిన అసాధారణ చర్యకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. మహా కుంభమేళాకు వెళ్లిన ఓ మహిళ అక్కడి నుంచి తన భర్తకు వీడియో కాల్ చేశారు. ఆ తర్వాత ఫోన్‌ను పలుమార్లు నీటిలో ముంచి తీస్తున్న దృశ్యాలు ఈ వీడియోలో రికార్డయ్యాయి. తద్వారా తన భర్తకు పవిత్ర సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన అనుభవాన్ని మిగిల్చేందుకు ప్రయత్నించిన ఆ మహిళ ఆలోచన పట్ల నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కొందరు ఆమె చర్య వెనుక వున్న తర్కాన్ని ప్రశ్నిస్తుండగా.. ఇంకొందరు ఫోన్ నీటిలోకి జారిపోయి ఉంటే..! అని సరదా కామెంట్లు పెట్టారు. ఇంకొందరైతే ఈ వేడుకకు వెళ్లలేని ఫ్రెండ్స్‌ను ట్యాగ్ చేసి.. ఇదే పద్ధతి ప్రయత్నించాలంటూ సరదాగా సూచిస్తున్నారు.

## బురద తీయడం సవాలే

**11వ కిలోమీటర్ నుండి 13.50 కిలోమీటర్ వరకు బురద**
**11.50 కిలోమీటర్ వరకు వెళ్లి వెనక్కి వచ్చిన రక్షణ సిబ్బంది**
**కన్వేయర్ బెల్టుతో బురదను తొలగించాలని భావిస్తున్న సహాయక సిబ్బంది**




**ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద పరిస్థితిని జీఎస్ఐ, ఎన్డీఆర్ఎఫ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బురదను బయటకు తీయడం సవాలేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ సొరంగంలో చాలా మేరకు బురద పేరుకున్నట్లుగా నిపుణులు భావిస్తున్నారు. బురదతో పాటు అధిక నీరు సహాయక చర్యలకు ఇబ్బందికరంగా మారింది.11వ కిలోమీటర్ నుండి 13.50 కిలోమీటర్ వరకు బురద పేరుకుపోయి ఉందని గుర్తించారు. వివిధ ఏజెన్సీలకు చెందిన రక్షణ బృందాలు 11.50 కిలోమీటరు వరకు వెళ్లి వెనక్కి వచ్చాయి. సొరంగం 13.50 కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ ఉంది. 11.50 కిలోమీటర్ నుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ ధ్వంసమైనట్లుగా గుర్తించారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలో 200 మీటర్ల వరకు 15 అడుగుల ఎత్తులో బురద ఉందని నిపుణలు గుర్తించారు. అలాగే, సొరంగంలో 3,600 నుండి 5,000 లీటర్ల మేర నీటి ఊట ఉన్నట్లుగా గుర్తించారు. ప్రస్తుతం 10 వేల క్యూబిక్ మీటర్ల బురద ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.బురదను బయటకు తీయడం సవాలుగా మారినప్పటికీ, కన్వేయర్ బెల్టుతో బయటకు తీయాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కన్వేయర్ బెల్టుకు మరమ్మతులు చేస్తున్నారు. రేపు సాయంత్రానికి మరమ్మతులు పూర్తయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. కన్వెయర్ బెల్టుతో గంటకు 800 టన్నుల బురదను బయటకు తోడే అవకాశం ఉంది.


## కూటమి కరపత్రాన్ని గవర్నర్‌తో చదివించారు

**అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారు**
**కనీసం బడ్జెట్ అయినా ప్రజల ఆశలకు అనగుణంగా ఉండాలి**
**మీడియా సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల**



అమరావతి **ఫిబ్రవరి 25** ఆంధ్ర ప్రగతి: శాసనసభ బ్జడెట్ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం పూర్తిగా సత్యదూరమని ఆంధప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.. ప్రజల అంచనాలకు భిన్నంగా 30 మోసాలు, 60 అబద్దాలు అనే సామెతను తలపించిందని విమర్శించారు. మంగళవారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని.. కూటమి కరపత్రాన్ని చదివించారని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించడం తప్ప.. మేనిఫెస్టో హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఎక్కడా లేదని అన్నారు. అందుకే ఈ నెల 28వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజల ఆశయాలకు అద్దంపట్టేలా ఉండాలని,.. సూపర్ సిక్స్ హామీలను ఈ ఏడాది నుంచే అమలు చేసేలా నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. 8 నెలలు దాటినా ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఇంకా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ లేనే లేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ లాంటి మిగతా హామీలపై అసలు ప్రస్తావనే లేదని వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం అంటూ కాలయాపన తప్పా.. పథకాలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజలకు.. గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని అన్నారు. జలయజ్ఞం కింద చేపట్టిన దాదాపు 30 ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా మూలుగుతుంటే .. వాటిని పూర్తి చేసే చిత్తశుద్ధి కూడా కూటమి ప్రభుత్వానికి లేదని చెప్పారు. రూ.3వేల నిరుద్యోగ భృతి కోసం 50 లక్షల మంది యువత? 84 లక్షల మంది విద్యార్థులు తల్లికి వందనం పథకం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎకరానికి రూ.20 వేలు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం కోసం 54 లక్షల మంది రైతులు.. ఉచిత ప్రయాణం, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకం కోసం కోటి మంది మహిళలకు ఎదురుచూపులు తప్పడం లేదన్నారు. పేదవాళ్లకు సొంత ఇంటి కోసం చేపట్టిన టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించడం లేదని చెప్పుకొచ్చారు.

## సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న 'కన్నప్ప' సాంగ్ 'శివా శివా శంకరా'



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి రీసెంట్‌గా వచ్చిన 'శివా శివా శంకరా' అనే పాట సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ శివరాత్రికి అన్ని చోట్లా ఈ పాటే మార్మోగిపోయేలా ఉంది. ఇప్పటికే ఈ పాట సోషల్ మీడియాలో ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ పాటను 80 మిలియన్ల (8 కోట్ల) మంది వీక్షించారు. ఇక ఇన్‌స్టాగ్రాంలో రెండు లక్షలకు పైగా రీల్స్ చేశారు.అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఈ పాట ఆకట్టుకుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ ట్రెండ్‌లో చేరి రీల్స్‌తో తమ భక్తిని చాటుకుంటున్నారు. ఇక సోషల్ మీడియా మొత్తం శివ నామస్మరణే కనిపిస్తోంది. అంతటా శివా శివా శంకరా' అనే పాటే వినిపిస్తోంది.మహా శివరాత్రి సందర్భంగా ఈ పాట మరింతగా ట్రెండ్ అవుతోంది. ఈ పాట అద్భుతమైన విజయం సాధించడం గురించి నటుడు-నిర్మాత మంచు విష్ణు మాట్లాడుతూ... "శివా శివా శంకరా పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి మేం చాలా సంతోషిస్తున్నాం. ప్రజలు దానిని స్వీకరించిన విధానం, రీల్స్ చేస్తూ తమ తమ భక్తిని ప్రదర్శిస్తుండటం ఆనందంగా ఉంది. ఇంతలా ఈ పాట ట్రెండ్ అవుతుందని మేం ఊహించలేదు. శివరాత్రి వస్తున్నందున ఈ పాట మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అర్థమవుతోంది" అని అన్నారు.ఈ చిత్రంలో మంచు విష్ణు కన్నప్ప పాత్రను పోషిస్తుండగా... రుద్రుడిగా ప్రభాస్, మహా శివుడిగా అక్షయ్ కుమార్ కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీకి ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

## అదిరిపోయే ఎంటర్‌టైన్మెంట్‌తో 'మ్యాడ్ స్క్వేర్' టీజర్





2023లో వచ్చిన 'మ్యాడ్' మూవీకి సీక్వెల్‌గా వస్తున్న 'మ్యాడ్ స్క్వేర్' టీజర్ తాజాగా విడుదలైంది. జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. దీనికి కారణం 'మ్యాడ్' చిత్రం సూపర్ హిట్ కావడమే.మార్చి 29న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషనల్ కార్యక్రమాలను మొదలుపెట్టారు. అందులో భాగంగా తాజాగా టీజర్‌ను రిలీజ్ చేశారు. ముగ్గురు హీరోలు మరోసారి తమ కామెడీతో కితకితలు పెట్టారు. మొత్తంగా టీజర్ కామెడీ, ఎంటర్‌టైన్మెంట్‌తో అదిరిపోయింది.కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో బాణీలు అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

## నేను లింగ వివక్షను ఎదుర్కొన్నా : జ్యోతిక



ప్రముఖ నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగుతో పాటు తమిళం హిందీ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో మాస్, ఠాగూర్, షాక్ వంటి సినిమాల్లో నటించి సూపర్ హిట్లు అందుకుంది. తమిళ హీరో సూర్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ భామ ఆ తర్వాత చెన్నైకి షిఫ్ట్ అయ్యింది. అయితే దాదాపు 26 ఏండ్ల తర్వాత మళ్లీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది జ్యోతిక. ఇప్పటికే రాజ్ కుమార్ రావు నటించిన శ్రీకాంత్ సినిమాతో పాటు షైతాన్ సినిమాలో హీరోయిన్‌గా నటించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్' ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది జ్యోతిక. తాజాగా ఒక ప్రమోషన్‌లో మాట్లాడుతూ.. తాను కూడా లింగ వివక్షను ఎదుర్కొన్నట్లు తెలిపింది. లింగ వివక్ష అనేది ప్రస్తుతం రోజువారిలో జరిగే ఒక విషయంగా మారిపోయింది. నేను సూర్యను పెళ్లి చేసుకున్నా కూడా సమాజంలో ఇప్పటికి లింగ వివక్షను ఫేస్ చేస్తూనే ఉన్న. నేను ఎప్పుడైన ఇంటర్వ్యూలలో సూర్యని పెళ్ళి చేసుకున్నందుకు అదృష్టవంతురాలిని అని చెబితే.. ప్రజలు సూర్య చాలా మంచి వాడు అంటారు. అదే విషయంలో సూర్య నన్ను పెళ్లి చేసుకుని అతడు సంతోషంగా ఉన్నాడని చెబితే.. సూర్య ఎంత మంచి వాడు భార్య గురించి ఇంతలా ఆలోచిస్తున్నాడు అంటారు. ఇందులో నేను ఎక్కడ కనిపించను. ఎందుకంటే సమాజం అలా చిత్రీకరిస్తుంది. చివరికి వస్తువుల విషయంలో కూడా మేము లింగ వివక్షను ఎదుర్కొంటాం. నేను ఒక కారు లేదా ఇంకా ఏదైన వస్తువు కొన్నప్పటికి దాని ఫీచర్లు చూడాల్సింది వేరొకరు అనే ధోరణి ఉంది. ఎందుకంటే ఆడవా ళ్లు బాగా నిర్ణయాలు తీసుకోలేరు అనే చిన్నచూపు ఉంటుంది. కొన్నిసార్లు అయితే ఇది మా గుర్తింపుకి కూడా సంక్షోభం కలిగించే స్థాయికి చేరుకుంటుందని ఆమె పంచుకుంది.



## ఇంగ్లీష్ లో టాక్సిక్ ?

### భారీ సాహసానికి రెడీ అయిన యష్


కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా లెవెల్ లో అశేషమైన గుర్తింపు తెచ్చుకున్నాడు యష్. కెజిఎఫ్2 తర్వాత నెక్స్ట్ సినిమా ఎవరితో చేయాలా అని ఎంతో ఆలోచించి గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్ పేరుతో రూపొందుతున్న ఈ సినిమాను కె. వెంకట్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా ఇండియన్ భాషలతో పాటూ ఇంగ్లీష్ లో కూడా సమాంతరంగా షూట్ చేస్తున్నారు. ఇలా ఇంగ్లీష్ లో షూట్ చేస్తున్న ఫస్ట్ ఇండియన్ ఫిల్మ్ గా టాక్సిక్ రికార్డుల్లోకెక్కింది. టాక్సిక్ కు సంబంధించిన షూటింగ్ కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా జరుగుతుంది. టాక్సిక్ అన్ని భాషల ఆడియన్స్ ఆస్వాదించేలా తెరకెక్కుతుందని, అందుకే కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సినిమాను రూపొందిస్తున్నామని, ఈ సినిమా అన్ని సరిహద్దుల్ని చెరిపేస్తుందని, అన్ని భాషల, సాంస్కృతిక ప్రపంచాన్ని కలిపేలా తమ సినిమా ఉంటుందని చెప్తున్న గీతూ మోహన్‌దాస్ ఈ సినిమాతో చాలా పెద్ద రిస్కే చేస్తుంది. అయితే టాక్సిక్ ను స్పెషల్ గా ఇంగ్లీష్ లో కూడా తీయడం వల్ల కలిగే ఉపయోగమేంటనేది ఎవరికీ అర్థం కావడం లేదు. మూవీలో ఒరిజినల్ కంటెంట్ బావుంటే సినిమా ఏ భాషలో ఉన్నా ఆడియన్స్ తమ భాషలోని సబ్ టైటిల్స్ తో ఆ సినిమాను చూసేస్తారు. అలా కాకుండా ముందుగానే టాక్సిక్ కు ఇంగ్లీష్ వెర్షన్ తెరకెక్కించడం వెనుక డైరెక్టర్ గీతూ ఆంతర్యం ఏంటన్నది అర్థం కావడం లేదు. టాప్ లో మజాకా దీని వల్ల బడ్జెట్ భారీగా పెరగడం, ఆర్టిస్టుల డేట్స్ ఎక్కువ అవసరమవడం ఖాయం. రాజమౌళి అంతటి డైరెక్టరే తన సినిమాను పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేసి హాలీవుడ్ వెర్షన్ కు సబ్ టైటిల్స్ తో సరిపెట్టాడు. అలాంటిది యష్, గీతూ మాత్రం టాక్సిక్ విషయంలో ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారనేది అర్థమవడం లేదు. ఇంటర్నేషనల్ లెవెల్ లో క్రేజ్ పెంచుకుందామనుకున్నారు అంటే దానికి హాలీవుడ్ వెర్షన్ పన్లేదు, జస్ట్ సినిమాను ఇంగ్లీష్ లో డబ్ చేసి మంచి రిలీజ్ ప్లాన్ చేసుకుంటే సరిపోతుంది. ఇవన్నీ చూస్తుంటే కెజిఎఫ్ తో వచ్చిన ఇమేజ్ ను నిలబెట్టుకోవాలని చూస్తున్న యష్ కు టాక్సిక్ సినిమా రిలీజ్ నాటికి ఒత్తిడిని పెంచడం ఖాయమనిపిస్తుంది. ఈ సినిమాలో నయనతార కీలక పాత్ర చేస్తుండగా, బాలీవుడ్ భామ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది.

## కాన్ఫిడెంట్ గా బేబీ..!



షార్ట్ ఫిలిమ్స్ యూట్యూబ్ సిరీస్ లు చేసి ప్రేక్షకులకు దగ్గరైన వైష్ణవి చైతన్య బేబీ సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై తన సత్తా చాటింది. ఇంతకుముందు సినిమాల్లో చిన్నా చితకా పాత్రలు చేసిన ఈ అమ్మడు బేబీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగు అమ్మాయి హీరోయిన్ గా తొలి సినిమాతో ఈ రేంజ్ సక్సెస్ అందుకోవడం మిగతా వారికి ఎంకరేజింగ్ గా ఉంటుందని అనిపించింది. ఐతే బేబీ తర్వాత వైష్ణవి కెరీర్ మాత్రం ఆశించిన విధంగా లేదని చెప్పొచ్చు. బేబీ హిట్ తో ఐదారు సినిమాల ఛాన్స్ లు వస్తాయని ఊహించగా ఆ రేంజ్ రాలేదు. మరోపక్క చేసిన లవ్ మీ సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. దాని వల్ల బేబీ వల్ల వచ్చిన క్రేజ్ కన్నా లవ్ మీ ఫ్లాప్ వల్ల వచ్చిన బ్యాడ్ టాక్ వైష్ణవి చైతన్య కెరీర్ మీద పడింది. ఐతే ప్రస్తుతం అమ్మడు సిద్ధు జొన్నలగడ్డతో జాక్ సినిమా చేస్తుంది. ఈ సినిమా విషయంలో అమ్మడు చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. జాక్ సినిమా టీజర్ తోనే సినిమా ఎలా ఉంటుందో శాంపిల్ చూపించారు. ఐతే లవ్ మీ ఇచ్చిన షాక్ వల్ల బేబీ వైష్ణవి కెరీర్ ఇప్పుడు సిద్ధు జాక్ మీద ఆధారపడి ఉంది. ఆ సినిమా సక్సెస్ అయితేనే అమ్మడికి మరిన్ని ఛాన్స్ లు వస్తాయి. ఒకవేళ అది తేడా కొడితే మాత్రం కెరీర్ రిస్క్ లో పడినట్టే అవుతుంది. ఐతే వైష్ణవి చైతన్య మాత్రం జాక్ సినిమా మీద చాలా నమ్మకంగా ఉంది. టిల్లు స్క్వేర్ తో సూపర్ హిట్ సెన్సేషన్ అనిపించుకున్న సిద్ధు నుంచి నెక్స్ట్ వస్తున్న సినిమా జాక్ కాబట్టి ఆ సినిమాను కూడా టిల్లు ఫ్యాన్స్ ఎంజాయ్ చేసేలానే తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ జాక్ సినిమా ఈ సమ్మర్ కి రిలీజ్ అవుతుంది. భాస్కర్ సినిమా అంటే మినిమం గ్యారెంటీ అన్నట్టుగా ఉంటుంది. మరి జాక్ తో వైష్ణవి కోరుకుంటున్న హిట్ దక్కుతుందా లేదా అన్నది చూడాలి. బేబీతో వచ్చిన క్రేజ్ తో ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా ఓకే చేయకుండా బేబీ వైష్ణవి ఆచి తూచి అడుగులు వేస్తుంది. ఐతే అమ్మడి కెరీర్ లో మరో హిట్ పడితేనే కానీ వరుస అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు.

## హీరోయిన్ మాధవీలతపై కేసు నమోదు



సినీ నటి మాధవీలత, తాడిపత్రి టీడీపీ నేత, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య వివాదం ముదురుతోంది. మాధవీలత ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జేసీపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా, మాధవీలతపై తాడిపత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. తనను కించ పరిచే విధంగా వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నాయకురాలు, ఏపీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ... మాధవీలతపై తాడిపత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు సెక్షన్ 353 కింద మాధవీలతపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒకానొక సమయంలో మాధవీలతకు జేసీ క్షమాపణలు కూడా చెప్పారు. ఆవేశంలో తాను తప్పుగా మాట్లాడానని, తనను క్షమించాలని కోరారు. అయినప్పటికీ మాధవీలత తగ్గలేదు. ఈ క్రమంలోనే జేసీపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు మాధవీలతపై తాడిపత్రిలో కేసు నమోదయింది.